(ఏ పాపమూ యెరగని లక్షలాది యూదులు నాజీ నియంతల కబంధ హస్తాలకు బలయినారు. హృదయ విదారకమైన ఆనాటి సంఘటనలు మానవతావాదానికి ఎదురుతిరిగి నిలబడ్డాయి. పోలండ్ దేశంలోని ఓప్రిజనర్సు క్యాంపులో జరిగిన హత్యాకాండకు ఒక వుదాహరణ యీ గాథ. మానవ చరిత్రలో అడుగడుగునా యిలాంటి సంఘటనలు పునరావృతమయ్యాయి. చెంఘిజ్‌ఖానూ, తామర్లేనూ, ఔరంగజేబు, డయ్యరుయాహ్యాఖానూ.... కారణం ఎవరైనాకానీ)



మేమెక్కిన రైలు ఓ మారుమూల స్టేషన్లో ఆగింది.
బిలబిలమంటూ అందరూ దిగారు.
గుప్పుమంటూ ఎండసెగ మొగాన కొట్టింది.

ఆ రోజు జులై నెల పదమూడవ తేదీ. పంధొమ్మిది వందల నలభై నాలుగవ సంవత్సరం.

స్టేషను కెదురుగా రోడ్డు కావలివైపు వేలకొలది బారక్సు. వాటిచుట్టూ యినప తీగెల కంచెలు. అన్నివైపులా పహారా జవానులు. లోనికి వెళ్ళడానికో గేటు గేటు పైన "వర్క్ మేక్స్ ఫ్రీ" అని ఓ బోర్డు. పనిచేయడంవల్ల స్వేచ్ఛ లభించినటు లోపల ఎవరి మొగానా కనపడటంలేదు. బహుశా యీ లోకం వదలటం ద్వారా నేమో అక్కడివారికి విముక్తి.

వివస్త్రులుకమ్మని నాజీ సైనికులు మమ్మల్ని ఆజ్ఞాపించారు. సంకోచపడటానికి యిది అదనుకాదు. సంకోచించే వాళ్ళను సైనికులు కుక్కల్లా తన్నుతున్నారు.

దూరంగా మెడికల్ చీఫ్. పేరు డాకర్ మెంజెలే. ప్రిజనర్సు అందరం లైనులో నొప్పి పుట్టలేదు. హృదయం బాధగా మూలిగింది. మనసులో శపథం పట్టినాను. "నేను ఓ అంకెను మాత్రం కాదు. సజీవ చైతన్యాన్ని. మీ నాజీ నియంతల గుండెల్లో గునపంగా బ్రతుకుతాను" అని.

నంబరు పచ్చబోసిన తరువాత మా దిగంబరత్వానికి బట్టలను ప్రసాదించాలనుకొన్నారు. గ్యాస్ చేంబర్స్"లో ప్రాణాలర్పించిన బలిపీఠుల బట్టలే మాకు శరణ్యమయ్యాయి. పశువులను పశువుల కాపరిలా చీఫ్‌వదకు వెళ్ళినాము. మా అనాచ్ఛాదిత శరీరాల్ని అతనోమారు పరిశీలించి బొటన వ్రేలిని కుడివైపుకో ఎడమవైపుకో చూపుతున్నాడు. వృద్ధులు, పిల్లలు, రోగస్థులు ఎడమవైపుకు వెడుతున్నారు. పాపం క్షమించుగాక! వాళ్ళకు గ్యాస్ చేంబర్సే గతి.

చీఫ్ నన్ను చూచి బొటన వ్రేలిని కుడివైపుకు వంచినారు. నా శరీరం యింకా ఆరోగ్యకరంగానే వుంది. నా వయస్సు నలభై నాలుగు సంవత్సరాలు. పని చేయడానికి నేను వాళ్ళకు వుపయోగపడతాను కాబోలు.

మమ్మల్ని అక్కడి నుండి గుర్తువేయడానికి తీసుకొని వెళ్ళినారు. నా కుడిముంజేతికి నంబరు వేశారు. 82585. నాకు కొవలా సైనికులు మమ్మల్ని తరుముతున్నారు. చేతికి దొరికిన బట్టలతో కాళ్ళకు పటిన బూట్లతో బారక్స్ వైపు పరుగెత్తినాము

నుట్టిమోయడం మా అనుదిన కృత్యం. మేను వాల్చడానికి మా కొయ్య బల్లలు మా పరుపులు. ఎముకల సూపు. ఎండిన రొట్టె ముక్కలు మా ఆహారం. అందరం కృశించిపోసాగినాము. ప్రక్కన కాలుతున్న కొష్ఠాల సంఖ్య దినదినానికి ఎక్కువ కాసాగింది. వాళ్ళు బ్రతికివుంటే పనిచేయడానికి ఇక ఉపయోగపడరు కాబోలు.

నేను ఇక్కడకు వచ్చి దాదాపు రెండు నెలలైంది. "డాక్టర్ వింక్లర్ నీతో మాటాడాలంది! బుడాపెస్ట్‌లో ఆమె రేడియాలజిస్ట్‌గా పని చేసింది ప్రస్తుతం

ఇక్కడ చీఫ్‌తో పనిచేస్తూంది" కో ప్రిజనరీ ఒకామె రహస్యంగా వార్తనందించింది.

డాక్టర్ మెంజెలే చేస్తున్న ఎక్స్‌పెరిమెంట్స్ మా కందరికీ తెలిసినవే. స్త్రీ పురుషులపైన సంతాన నిరోధక ప్రయోగాలను చేస్తున్నాడు అతను.

నాలో శక్తి నా నాటికీ సన్నగిలుతోంది. ఒకే ఒక్క వెలుగు నా ఆశాజ్యోతి. ఆమె డాక్టర్ వింక్లర్. మట్టి మోసే బదులు నన్ను కుట్టుపని చేయమన్నారు. గ్యాస్ చేంబర్స్‌లో మృతులైన వారి దుస్తులను కొత్తవారికి రెడీ చేయడం నా పని.

ఓ రోజు బట్టలు కుడుతున్నాను. జర్మన్ ఆఫీసరు ఒకతె తుఫానులా నా వద్దకు వచ్చింది.

"ఇలాగేనా కుట్టడం?" అది ప్రశ్న కాదు. తుపాకినుండి అప్పుడే వెలువడిన తూటా.

నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. నా కళ్ళద్దాలు ఎక్కడున్నాయో కనపడలేదన్నాను.

నా చెంప చెళ్ళుమంది. కళ్ళు బైర్లు కమ్మాయి.

"ఓ జర్మన్ ఆఫీసరుకు జవాబు చెప్పడానికి ఎంత కావరం."

"దీన్ని తీసుకొని వెళ్ళండి" కాపలా సైనికులకు ఆజ్ఞాపించింది. "తగిన శాస్తి జరుగుతుంది."

బారక్స్‌కు వెళ్ళినాను. బల్లపై బోర్లగిలా పడ్డాను. సాయంత్రమైంది.

కాపలా దారొకడు వచ్చినాడు. నేను మరలా కుటుపనిలోనికి వెళ్ళవలెనట. వెళ్ళినాను. దాదాపు యాభై మంది నాలాంటి వాళ్ళున్నారు అక్కడ. మమ్మల్ని గ్యాస్ చేంబర్స్‌కు పంపబోతున్నారని తెలియడానికి ఎంతోసేపు పట్టలేదు.

కాపలా సైనికులందరూ ఎందుకో స్తిమితంగా లేరు. తమలో తాము ఏదో మంతనాలాడుకొంటున్నారు.

లైనులో కడపట నిలబడ్డాను. నా వెనుక కాపలా సైనికుడెవరూ రావడంలేదు. కొంచెం దూరం పోయాక ఓ బిల్డింగు మలుపులో మెల్లగా జారుకొన్నాను. నాజీ సైనికుల బారినుండి బయటపడటంకల్ల అని నాకు తెలుసు. కానీ..... తప్పించుకొని బ్రతికి బయటపడాలని తాపత్రయం. దానికి యిది ఆఖరి ప్రయత్నం.

బారక్సులోనికి ఎక్కడకూ వెళ్ళాలని పించలేదిప్పుడు. ఎక్కడైనా దాగుకోవాలి. 'అపాయం' అని వ్రాసిన బోర్డు ఓ చోట వేలాడుతోంది. అక్కడ లోపలికి వెళ్ళడానికి వుద్యుక్తురాలనయాను. ఎంత గుంజినా ఆ తలుపు రాలేదు. అవతలి నుండి తలుపు

FREE!! **వజ్రాల హారాలు** ఉచితం !!!

అద్వితీయశక్తి - ప్రార్థనాశక్తి

ఇంగ్లండు దేశములో "బ్రే" అనే పట్టణముంది. అందులోని ఒక పురాతన హోటేలు గుమ్మముమీద ఈ మాటలు వ్రాయబడియున్నవి: "భయము తలుపు తట్టింది. విశ్వాసము బదులుపలికి తలుపు తెరిచింది: అయితే అక్కడ ఎవ్వరూ లేరు. విశ్వాసముతో తలుపు తెరచినప్పుడు, ఆ భయం పారిపోయింది (Fear knocked at the door. afith answered. No one was there)" దీని అర్థం ఏమిటో చాలామందికి స్ఫురించదు. ఈ మాటలు ఎప్పుడు అక్కడ వ్రాయబడినవో మీకు తెలుసా? రెండవ ప్రపంచ యుద్ధములో దేవుడు డెన్‌కర్క్‌లో జరిగించిన ఆశ్చర్య కార్యమును వినండి. హిట్లర్ బెల్జియమును జయించి, ఫ్రాన్సునుకూడ జయించాడు. ఈ శత్రు సైన్యములకు అతి సమీపంగా 3,50 000 మంది బ్రిటిష్ సైనికులున్నారు. వారిని ముక్కలు ముక్కలుగా నరుకుటకు హిట్లరు సిద్ధంగా ఉన్నాడు. ఆనాటి ఇంగ్లండు ప్రధాని చర్చిల్" ఒక పదివేలమంది సైనికులు తప్పించుకొనివచ్చి ఇంగ్లండు చేరగలిగితే. ఈ యుగములో అది ఒక అద్భుత"మని పార్లమెంటులో పలికాడు. అప్పుడు ఆ సైనికులకు ప్రాణాపాయము గలగకుండ తప్పించమని అనేకులు దేవునికి మొరపెట్టుకొన్నారు. ఎన్నడు ప్రార్థించనివారు ప్రార్థించారు. రాజుగారు, ఆయన కుటుంబం, ప్రధానిగారు, పార్లమెంటు సభ్యులు, సంఘ సభ్యులు, పేదవాడు, ధనవంతులు, పండితులు, పామరులు, అందరూ ప్రార్థించారు. మారు మనస్సులేనివారు, మారుమనస్సు పొంది ప్రార్థించారు. అప్పుడేమి జరిగిందో తెలుసా? ఇంగ్లీషు ఛానల్‌మీద దట్టంగా పొగమంచు కమ్మింది. ఎదుట ఏమీ కనిపించుటలేదు. బ్రిటిష్ సైనికులు చిన్న చిన్న పడవల్లో, మోటారు బోట్లలో స్కిఫ్పులో 3,50,000 మంది సైనికులు సురక్షితముగా ఇంగ్లీషు ఛానల్‌దాటి ఇంగ్లండు చేరుకున్నారు. భయపూరిత వాతావరణము వారిని ఆవరించినప్పుడు ఎటువంటి పరిస్థితిలోనైనా దేవుడు రక్షించగలడు అనే విశ్వాసముతో ప్రార్థించిన ప్రార్థనలను దేవుడు ఆలకించి, ఈ అద్భుతము జరిగించినప్పుడు వారి భయమంతా పటాపంచలై పరుగెత్తింది. ఈ సంఘటనకు జ్ఞాపకార్థముగ ఆ హోటేలు గుమ్మంమీద ఆ మాటలు వ్రాయబడినవి. "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను" అని భక్తుడొకడు పాడాడు. క్రీస్తు ప్రభువునకు అప్పగించుకొనిన జీవితం మీద ఆయన ప్రభువుగాని, రక్షకుడుగాను యాజమాన్యం వహిస్తాడు కాబట్టి, ఆ వ్యక్తి మరణమునకుగాని, వ్యాధులకుగాని, కష్టములకుగాని, క్లిష్ట పరిస్థితులకుగాని భయము చెందడు. ఆ ప్రభువునిగూర్చి విన్నారా? లేనియెడల మాకు వ్రాయండి.

చదలవాడ చంద్రమతీదేవి

మీ కోసం వచ్చేవారం మరొక వజ్రాలహారం

ఉచితం	ఉచితం	ఉచితం
మీ ఇంట్లో కూర్చుని బై బిల్ పరిశోధన మీద చక్కటి సర్టిఫికెటు పొందాలన్నా, బై బిల్‌కి సంబంధించిన అందమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డు మీద మీ అడ్రస్ స్పష్టంగా వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడా మావే. HOPE		ఇదీ అడ్రస్: ఎస్. జాన్ డేవిడ్ నిరీక్షణ, పోస్టు బాక్సు: 12. చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. A.M.G

Gospel Message Inserted by
Mr. S. John David, Post Box No. 12, Chilakaluripet. Guntur Dt. A. P.

చరిత్ర పునరావృతం

ఎవరో తీశారు. ఓ క్షణకాలం స్తంభించి పోయింది; జరగబోయే దానికి మనసు దిటవుపరచుకొన్నాను.

"భగవాన్! నీవు నిజంగా వున్నావు" ఓ చల్లని గొంతు వినిపించింది.

ఆమె డాక్టరు వింక్లర్.

"నీకై నేను చేస్తున్న ప్రయత్నాలు తెలుసుననుకొంటాను. నీతో మాటాడుదామనుకొన్నాను. కానీ నీ వద్దకు రావడానికి ఏ అవకాశమూ లేదు. నీలాగే నేనుకూడా ప్రిజనర్‌లా బ్రతుకుతున్నాను.

బయట బూట్ల శబ్దమైంది.

నన్ను తలుపుచాటుకు పొమ్మని సైగ చేసింది ఆమె. తను వెలుపలికి వెళ్ళింది.

ఎవరి కోసమైనా వెతుకుతున్నావా?" ఆమె ప్రశ్నించింది.

'ఆఁ. 82585 తప్పించుకొంది.'

"ఇక్కడికి రాలేదే. కావాలంటే రా లోపలికి చూద్దువుగాని."

ప్రాణానికి తెగించి నా ప్రాణాలు కాపాడాలనే ఆమె ప్రయత్నం. నన్ను వెర్రి దానిని చేసింది. కాపలా సైనికుడు వెనుతిరిగినాడు. బూట్ల శబ్దం క్రమంగా దూరమైంది.

సూర్యోదయ మయ్యేలోపల నీవు యిక్కడినుంచి వెళ్ళిపోవాలి. కంటేజియస్ వార్డులో నాకో స్నేహితురాలుంది. కాపలా సైనికులెవ్వరూ అక్కడికి వెళ్ళరు. రష్యను సైనికులు వచ్చినంతవరకు నీకు ఆ వార్డే శరణ్యం."

"నీవు నాకింత సహాయాన్ని ఎందుకు చేస్తున్నావు?"

"ఇది నీకు సహాయం చేయడం కాదు. మీ నాన్నగారు నాకు చేసిన ఉపకారానికి చంద్రునికో నూలుపోగులా కృతజ్ఞతను వెలిబుచ్చుకోవడానికి చేసే ప్రయత్నం మాత్రమే. నన్ను మీ నాన్న మెడిసిన్ వరకూ చదివించాడు. మెడిసిన్ పాసయిన తరువాత ఓ సారి నేను మీ నాన్న గారిని కలుసుకొన్నాను-చేసిన సహాయానికి కృతజ్ఞతను తెలుపుదామని, అందుకాయన అంగీకరించలేదు.

"నీవు కృతజ్ఞతను వెలిబుచ్చవలయు ననుకొంటే నేను చేసిన లాంటి సహాయాన్ని మరో వ్యక్తికి చెయ్. దాంతో ఈ ఋణంతీరిపోతుందిఅన్నారు. బుడాపెస్ట్‌లో ప్రాక్టీసు మొదలు పెటినాను చీఫ్ కు రేడియోలజిస్ట్ కావలసివచ్చింది. నన్ను పిలిపించినాడు. నిన్నిక్కడకు తీసుకొని వచ్చినారని నాకు తెలిసింది. నా ప్రాణాన్ని అడ్డువేసి అయినాసరే నిన్ను రక్షించాలని నిశ్చయించుకొన్నాను.

అరుణోదయ రేఖలు దృగ్గోచరమయ్యాయి

"ఇక్కడనుండి నీవు ఇక వెళ్ళిపోవాలి కంటేజియస్‌వార్డు ఎనిమిదవబ్లాకులోఉంది. నా స్నేహితురాలు డాక్టర్ ఎల్వీరా ఉత్తరపువైపు రెండవ కిటికీవద్ద పడుకొంటుంది కిటికీని తట్టి "పెరుగినా" అనే సంకేతాన్ని అందజెయ్. దేవుడు నీకు తోడుపడుగాక!"

సంగరాన సమానులం

నుదుటి బొట్టు, చేతి గాజు
మెడలో మంగళ సూత్రం
మగవాడికి బానిసగా
బతకమనే శాసనాలు

అడుగులోన అడుగు వేసి
ఏడడుగులు నడుచు తీరు
స్వేచ్ఛాజీవన వాయువు
నరికట్టే ఉరికి దారి

మీ చుట్టూ గిరులు గీసి
నియమించిన ఘోషాలవి
మీలో నవ చేతనాన్ని
బంధించే సంకెళ్ళవి

జాతి జాతి నంతటినీ
లేనిపోని తేడాలతో
విభజించిన పాత రోత
చిరిగి కరిగిపోవాలిక

ఒక చేతను గన్ను పట్టి
ఒక చేతను వెన్న చిలుకు
వీర వియత్నాము నారి
స్త్రీ జాతికి ముందు దారి

మనమంతా మానవులం
సమతా సిరి శిరీషలం
అంగాలకె ఆడా మగ
సంగరాన సమానులం.

— "నిజం"

కాళ్ళూ చేతులపై దూగాడుతూ అక్కడకు వెళ్ళినాను. నిముషాలు గంటల్లా దీర్ఘమనిపించాయి. కడపటికి రావలసిన స్థలానికి వచ్చినాను. రెండవ కిటికీని మెల్లగా తట్టినాను. కిటికీ తలుపులు తెరుచుకొన్నాయ్. పెరుగినా!

బలమైన రెండు చేతులు ప్రేమగా నన్ను కౌవలించుకొన్నాయి. ఆమె నాకో మంచాన్ని చూపించింది. దానిపై పడుకొని నిద్రపోయాను.

తర్వాత రెండు రోజులూ మేము రష్యను సైన్యాలను గురించే మాట్లాడుకోవడం. క్షణ క్షణానికీ ఫిరంగుల శబ్దం దగ్గరయింది. స్వేచ్ఛా ప్రపంచపు గాలిని పీల్చుకోమని శతఘ్నుల మోతలు మమ్మల్ని ఆహ్వానించాయి.

ఓ రోజు ఉదయాన్నే వింక్లర్ వచ్చింది. పాలిపోయిన ఆమె వదనంలో గాంభీర్య[illegible]డుతూంది.

"నేను వెడుతున్నాను. తన మెడికల్ స్టాఫ్‌ను చీఫ్ బెర్లిన్ తీసుకొని వెడుతున్నాడు. ఈ కత్తెర బోనులోనుండి నేను బయటపడతానో లేదో అనూహ్యం. బ్రతికి బయటపడితే డాక్టర్ మెంజెలె చేసిన రాక్షస కృత్యాలను ప్రపంచానికి చాటుతూ బ్రతుకుతాను. కానీ, అతను నన్ను షూట్ చేయవచ్చు. అతను నన్ను చంపితే రాబోయే తరానికి యీ విషయాలన్నీ మీరే చెప్పాలి."

అప్రయత్నంగా నా కళ్ళు చెమర్చాయి.

నీవు నా జీవితాన్ని తిరిగి ప్రసాదించావు.

కృతజ్ఞతను వెలిబుచ్చడానికి కూడా అవకాశమివ్వవా?

"తప్పమ్మా" వారించింది వింక్లర్ "అలా అనకూడదు" నిన్ను రక్షించడానికి మీ నాన్న స్వర్గంనుండి తిరిగివచ్చారు. నీకూ, నాకూ ఆశ్చర్యకరమైన విషయం అదే."

మేమున్న ప్రాంతాలను రష్యను సైనికులు జయించారు. రెడ్‌క్రాస్ వాలంటీరు మా క్యాంపులోనికి వచ్చినారు. క్యాంపుకు పడమట ఇరవై రెండు కిలోమీటర్లలో మెడికల్ స్టాఫ్ మృత శరీరాలు ఓగుంటలో వుండినయ్. మెంజెలె ద్రోహి.... మానవతకే అపకారం చేశాడు. అతని ఆచూకీ యిచ్చినవారికి 3.6 లక్షల రూపాయల బహుమతి ప్రభుత్వం ప్రకటించింది. చెల్లాచెదురుగా పడివున్న మృతవీరుల శరీరాల్లో వింక్లర్‌దీ ఒకటి. కుడివైపు కణతమీద తుపాకితో కాల్చబడింది ఆ గాయం నన్ను చూసి బాధగా మూలిగినట్లైంది

(క్లారా హెదెర్‌వారీ "గిఫ్ట్ ఫ్రం ది పాస్ట్"కు స్వేచ్ఛానుకరణ)

★